TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 173 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.18.01.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## ప్రాజెక్టుల్ని పడావు పెట్టారు



మహబూబ్‌నగర్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో 90 శాతం పూర్తయిన ప్రాజెక్టుల్ని కూడా పూర్తిచేయకుండా వాటన్నింటినీ పడావు పెట్టిన ఘనత మాజీ సీఎం కే చంద్రశేఖరరావుదే అని సీఎం ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ”రాష్ట్రాన్ని పదేండ్లపాటు పాలించి పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయకుండా ఏడారిగా మార్చారు. భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి కోయిల్‌సాగర్, పాలమూరు -రంగారెడ్డి వంటి ప్రాజెక్టుల పనులు 90 శాతం పూర్తయ్యాయి. వాటిని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారు. మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా గెలిచి, రాజకీయ భిక్ష పెట్టిన ఈ ప్రాంత ప్రజలను విస్మరించారనీ, పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక్క ప్రాజెక్టునైనా మంజూరు చేశారా?” అని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలోని జడ్చర్ల దగ్గర శనివారం ఐఐఐటి క్యాంపస్‌కు భూమి పూజ చేసిన అనంతరం మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ కళాశాల ప్రాంగణంలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

పాలమూరు -- రంగారెడ్డి ప్రాజెక్టు ఆనాటి కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీ విఠల్‌రావు, అప్పటి మంత్రి డికె.అరుణ, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో 2013లో మంజూరైందని గుర్తు చేశారు. రూ.25 వేల కోట్ల అంచనాలతో ప్రారంభం అయిన ప్రాజెక్టు పనులకు బీఆర్‌ఎస్ హయాంలో బిల్లులు ఎత్తారు తప్ప, రైతులకు భూసేకరణ పరిహారం ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం నిర్మాణం పేరుతో కమీషన్‌లు తీసుకున్నారు.. కూల్చారు. సంగంబండకు కనీసం రూ.10 కోట్లు ఇచ్చి లక్ష ఎకరాలకు సాగునీరు అందించలేకపోయారని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లాలో చనాకా-కొరాటా పంప్‌హౌస్, సదర్మాట్ బ్యారేజీ ప్రారంభిస్తే, ప్రాజెక్టులు తాము నిర్మిస్తే, వాటిని రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నాడని ఓ మారీచుడు విషం చిమ్ముతున్నాడంటూ ప్రతిపక్షంపై విమర్శనాస్త్రాలు సంధించారు.

మారీచ-సుబాహులు

పూర్వకాలంలో ఋషులు యజ్ఞాలు, యాగాలు చేస్తుంటే, రాక్షస గురువు శుక్రాచార్యుడు తన శిష్యులు మారీచుడు, సుభాహుడని పంపి, వాటికి అడ్డు తగిలేవారనీ, ఇప్పుడు ప్రతిపక్షనేత

శుక్రచార్యుడిగా ఫామ్‌హౌస్‌లో ఉంటూ.. బావబామ్మర్ది ముసుగులో మారీచ, సుభాహులను ప్రాజెక్టులను అడ్డుకోవాలని పంపుతున్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు మాయలేడి రూపంలో వస్తే రాముడు బాణానికి బలైనట్టు.. అలాంటి రాక్షసులను కట్టిపడేసే శక్తి పాలమూరు ప్రజలకు, ఈ గడ్డ బిడ్డగా తనకు ఉందన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని, ప్రత్యర్థులను ఓడించడానికి ఎంతవరకైనా వెళ్తామని అన్నారు. రాజకీయాల అనంతరం అభివృద్ధి గురించే ఆలోచిస్తామన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించేందుకు డికె అరుణకు వ్యతిరేకంగా తామంతా ప్రచారం చేసినా, ఎన్నికల్లో ఆమెను ప్రజలు ఆదరించారని గుర్తుచేశారు. డికె అరుణ సహకారంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి కావాల్సిన నిధులను, ప్రాజెక్టులను సాధిస్తామని తెలిపారు.

అప్పుడు చెల్లిందొఇప్పుడు చెల్లదు

‘మాకు వ్యూహాలు, ఎత్తుగడలు తెలుసు. జైపాల్‌రెడ్డి, జానారెడ్డి కాలంలో చెల్లినట్టు ఇప్పుడు చెల్లదు. నాకు వ్యక్తిగతంగా శత్రువులు ఎవరూ లేరు. రాజకీయ ప్రత్యర్థులు ఉంటే వారిని ఎన్నికల్లో ఓడించాం. నాకు శత్రువు అనుకున్న వారిని 2023లోనే బండకేసి కొట్టాను. 2024 పార్లమెంటు ఎన్నికల్లో గుండుసున్నా ఇప్పించా. అన్ని ఎన్నికల్లో గెలిచాం. ఆయన నడుము విరిగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే, నాకు శత్రువు ఎలా అవుతాడు’ అని చెప్పుకొచ్చారు. శాసనసభలో ప్రజాసమస్యలపై చర్చలకు రాని నాయకులు ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు. ఎప్పటిలాగే మున్సిపాల్టీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మంచోళ్లను, మనోళ్లనే గెలిపించాలని, మంత్రులను కలిసి పని చేసేవారిని గెలిపించుకోవాలని కోరారు.

విద్య, వైద్యం లేకే వెనుకబాటు

విద్య, వైద్యం అందించపోవడం వల్లే మహబూబ్‌నగర్ ప్రాంత ప్రజలు వెనుకబాటుకు గురయ్యారని సీఎం అన్నారు. దేశ విదేశాల్లో భారీ ప్రాజెక్టుల నిర్మాణం చేయడంలో పాలమూరు లేబర్ కీలకంగా పనిచేశారని గుర్తుచేశారు. ఉద్దండాపూర్, అదిలాబాద్ రైతులకు తాము అధికారంలోకి వచ్చిన తర్వాత భూసేకరణ పరిహారం ఇచ్చామని గుర్తు చేశారు. కేఎల్ఐ చివరి ఆయకట్టుకు నీరందించేందుకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విజ్ఞప్తి మేరకు నిధులు ఇచ్చి కాల్వలు పూర్తి చేయడానికి సహకరించామన్నారు. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు 7.50 టీఎంసీల సామర్థ్యంతో రూ.1500 కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టును నిర్మిస్తామని తెలిపారు. జూరాల డ్యాంకు సమాంతరంగా మరో డ్యాం నిర్మాణం కోసం రూ.123 కోట్లతో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేస్తామన్నారు.

కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిట శ్రీహరి, అజహరుద్దీన్, ఎంపీలు డీకే అరుణ, మల్లురవి, ఎమ్మెల్యేలు మధుసూదన్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, మేఘారెడ్డి, రాంమ్మోహన్‌రెడ్డి, ఈర్లపల్లి శంకర్ ఎపి.జితేందర్‌రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, నాయకులు సంపత్‌కుమార్, వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డి, గద్వాల మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఓబేదుల్లా కొత్వాల్, డీసీసీ అద్యక్షులు సంజీవ్ ముధిరాజ్, శివకుమార్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాంకృష్ణారావు, జిల్లా కలెక్టర్ విజయేందర్‌బోయి పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు.

## ఊరికో బండి..ఇంటికో మహిళ




నల్లగొండ :అమృత్ తెలంగాణ: ఐద్వా జాతీయ మహాసభకు ఊరుకో బండి, ఇంటికో మహిళ తరలి రావాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈనెల 25 నుంచి 28 వరకు హైదరాబాద్ నగరంలో నిర్వహించనున్న ఐద్వా 14వ జాతీయ మహాసభల మొదటి రోజు నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో శనివారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దాల్సిన బాధ్యత యువతీయు వకులపై ఉన్నదని, వారికి సరైన మార్గదర్శనం కోసం మహిళా సంఘం వివిధ ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని చెప్పారు. విద్యపై దృష్టి పెట్టాలని, మత్తు పదార్థాలు-మద్యపానం వంటి చెడు అలవాట్లను వీడాలని యువతకు సూచించారు.

మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక వ్యాధులే కారణమని, ప్రభుత్వాలు వీటి నిరోధానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళలకు అనేక చట్టాలు, రక్షణలు లభించాయని, అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం తీవ్ర ఆందోళనకర విషయమని అన్నారు. బిల్కిస్‌బానో కేసు ఉదాహరణగా తీసుకుంటూ, నిందితులు యథేచ్ఛగా తిరుగుతున్నారని, బాధితులు శిక్షలు అనుభవిస్తున్నారని.. ఇది ప్రభుత్వాల వైఫల్యాన్ని చూపుతోందని విమర్శించారు. బిల్కిస్‌బానో కుటుంబానికి అండగా నిలిచి పోరాడి నిందితులను తిరిగి జైలుకు పంపించడంలో మహిళా సంఘం పాత్ర చారిత్రకమని తెలిపారు. గృహ హింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజర్వేషన్లు వంటివన్నీ ఐద్వా ఉద్యమాల ఫలితమేనని గుర్తుచేశారు.కేంద్ర ప్రభుత్వం 33శాతం మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో విఫలమైందన్నారు. వెంటనే చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల అభ్యున్నతికి భవిష్యత్ ఉద్యమాలకు సంబంధించిన తీర్మానాలు జాతీయ మహాసభలో ఆమోదిస్తామని, దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా యువత కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈనెల 25న జరగనున్న బహిరంగ సభకు జాతీయ నాయకులు హాజరవుతారని, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, అధ్యక్షులు పోలిపోయిన వరలక్ష్మి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు జిట్టా సరోజ, తుమ్మల పద్మ పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ ర్యాలీలో ఉద్రిక్తత



బేగంపేట :అమృత్ తెలంగాణ: సికింద్రాబాద్‌ను ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం బీఆర్‌ఎస్ పిలుపునిచ్చిన శాంతియుత ర్యాలీ కాస్త ఉద్రిక్తతకు దారితీసింది. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించాల్సిన ఈ ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. ఉదయం నుంచే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాలు, ఎంజీ రోడ్, మోండా మార్కెట్, జనరల్ బజార్ ప్రాంతాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. ఉదయం నుంచే వివిధ డివిజన్‌ల నుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటుండగా పోలీసులు వారిని మధ్యలోనే అడ్డగించి అరెస్టు చేశారు. ఎంజీ రోడ్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నల్ల జెండాలు, నల్ల కండువాలతో ‘సికింద్రాబాద్ బచావో’ నినాదాలు చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కార్పొరేటర్ సామల హేమతోపాటు లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్, పలువురు నేతలు అరెస్టయ్యారు. తలసాని సాయికిరణ్ యాదవ్‌ను గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తలసాని సాయికిరణ్ మాట్లాడుతూ.. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తామన్నా అక్రమంగా అరెస్టులు చేయడమేంటని, పోలీసులు ర్యాలీని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. సికింద్రాబాద్ చరిత్ర, అస్తిత్వం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఈనెల 5న ర్యాలీకి అనుమతి కోరితే ఉద్దేశపూర్వకంగా శుక్రవారం రాత్రి తిరస్కరించారని చెప్పారు. ర్యాలీకి అనుమతి లేకుంటే తాము చేస్తున్న ఏర్పాట్లను ముందురోజు పోలీసు అధికారులు పరిశీలించారు కదా అని ప్రశ్నించారు. ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలుపుతున్నారని, రెట్టింపు ఉత్సాహంతో ఫిబ్రవరి మొదటి వారంలో మళ్లీ పెద్ద ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. నిరసనల నేపథ్యంలో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిర్బంధాలతో ప్రజల ఆకాంక్షలను అడ్డుకోలేరు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సికింద్రాబాద్‌ను ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన శాంతి ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించడంపై సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్బంధాలతో ప్రజల ఆకాంక్షలను అడ్డుకోలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మోండా మార్కెట్‌లోని పద్మారావుగౌడ్ నివాసం వద్ద పోలీసులు ఆయనను ఇంటి నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ప్రాముఖ్యతను కనుమరుగు చేసేలా ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదన్నారు. తెలంగాణ భవన్ నుంచి అందిన సమాచారం మేరకు ర్యాలీని రద్దు చేసుకున్నామని తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన తమ పార్టీ నేతలు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## తుగ్లక్‌ను తలపిస్తున్న రేవంత్ రెడ్డి పాలన



హైదరాబాద్ అమృత్ తెలంగాణ:ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి చేసిందేవిరీలేదనీ, ఆయన నిర్ణయాలతో తుగ్లక్ పాలనను తలపిస్తున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుగ్లక్ ఎలా ఉంటాడో రేవంత్ రెడ్డిని చూసి అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలంటూ అధికారంలోకి వచ్చి వాటి అమలును మరిచి పేర్లు మార్చే పనిలో పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలుగా పేరుగాంచాయనీ, అవి తెలంగాణ ప్రజల అస్థిత్వ చిహ్నాలని తెలిపారు. అయితే రేవంత్ రెడ్డి తీసుకున్న తుగ్లక్ నిర్ణయంతో సికింద్రాబాద్ చారిత్రక గుర్తింపును కోల్పోయేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రేవంత్ సర్కారుపై ప్రజలంతా ఒక్కటై పోరాడుతున్నారని అన్నారు. ప్రజలు అధికారం కట్టబెట్టింది మంచి చేయడానికే తప్ప అస్థిత్వ చిహ్నాలను చెరిపేసేందుకు కాదని కేటీఆర్ హితవు పలికారు. టీఎస్ స్థానంలో టీజీ అనీ, తెలంగాణ తల్లిని మార్చి, ఆమె నుంచి బతుకమ్మను తీసేసి, అధికార చిహ్నం కాకతీయ కళాతోరణంలో చార్మినార్‌ను తొలగించారని గుర్తుచేశారు. వీటితో ప్రజలకు ఏం లాభం జరిగిందని కేటీఆర్ ప్రశ్నించారు. సికింద్రాబాద్ ప్రజల పోరాటానికి అండగా ఉంటాం అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించేందుకు కేసీఆర్ వికేంద్రీకరణను విశాల దృక్పథంతో ప్రారంభించారని కేటీఆర్ తెలిపారు. కొత్త గ్రామాలు, కొత్త మండలాలు, కొత్త రెవెన్యూ డివిజన్లతో పాటు 10 జిల్లాలను 33 జిల్లాలకు మార్చారనీ, హైదరాబాద్‌లో వార్డులను, జోన్లను పెంచారనీ, వాటి అభివృద్ధికి అధికంగా నిధులిచ్చారని అన్నారు. కానీ ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ నగర విధ్వంస ప్రణాళికతో పని చేస్తున్నారని ఆయన విమర్శించారు.

## మహాజాతరకు సర్వంసిద్ధం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు రాష్ట్ర సర్కారు సర్వం సిద్ధం చేస్తున్నది. భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టింది. తల్లుల దర్శనానికి కోట్లాది భక్తులు వచ్చే ఈ మహా పర్వంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఈ ఏర్పాట్లన్నింటిపై నిత్యం ప్రత్యక్ష పర్యవేక్షణ చేయడానికి రాష్ట్ర మంత్రులు, అధికార యంత్రాంగం మేడారంలోనే బస చేస్తూ, క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం, సుభిక్ష దర్శనం ప్రథమ ప్రాధాన్యతగా మారింది. ఈ సారి సుమారు మూడు కోట్ల మంది భక్తులు వస్తారనే అంచనాతో, ఎక్కడా ఇబ్బందులు లేకుండా అన్ని శాఖలు కలిసి సమగ్ర ప్రణాళికతో పని చేసేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 21 శాఖలకు చెందిన 42,027 మంది అధికారులు, సిబ్బంది, మేడారం పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించనున్నారు. వారికి అదనంగా రెండు వేల మంది ఆదివాసీ యువత వాలంటీర్లుగా తమ సేవలు అందించనున్నారు.

సెల్‌ఫోన్ల సిగల్స్‌కు అంతరాయం కలుగకుండా

మొబైల్ నెట్‌వర్క్‌కి అంతరాయం కలగకుండా 27 శాశ్వత టవర్లతో పాటు తాత్కాలిక పద్ధతిలో 33 టవర్లను, 450 వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీని క్రమబద్ధంగా నియంత్రించేందుకు మేడారం ప్రాంతాన్ని ఎనిమిది పరిపాలనా జోన్లుగా, 42 సెక్టార్లుగా విభజించారు. ఒక్కో జోన్‌కు జిల్లా స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించారు. ఒక్కో సెక్టార్‌కు మండల స్థాయి అధికారి బాధ్యతలు నిర్వర్తిస్తారు. ఆలయ ప్రాంగణం, గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసీ బస్టాండ్, ఊరట్టం, శివరాం సాగర్, నర్లాపూర్, పడిగాపూర్ వంటి అన్ని కీలక ప్రాంతాల్లో కంట్రోల్ రూములు, మిస్సింగ్ పర్సన్స్ క్యాంపులు, అత్య వసర స్పందన బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఇబ్బందులు తలెత్తకుండా

భక్తులు సులభంగా మేడారానికి చేరుకునేందుకు టీజీఆర్టీసీ ఈసారి 4000 బస్సులను వినియోగంలోకి తెచ్చి 51,000 ట్రిప్పులు నిర్వహిస్తోంది. ప్రత్యేక బస్టాండ్లు, ప్రత్యేక రూట్లతో రవాణా వ్యవస్థను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నారు. జాతర కోసం 10441 మంది ఆర్టీసీ సిబ్బంది సేవలందించనున్నారు. గంటకు 15 బస్సులు ప్రయాణించేలా ప్లాన్ చేస్తున్నారు. రాకపోకల్లో ఇబ్బందులు రాకుండా మొత్తం 525 చోట్ల రహదారి సమస్యలను గుర్తించి పరిష్కరించారు. జాతరకు ఉపయోగపడే కొత్త రోడ్లు, మరమ్మత్తులు, కల్వర్టులతో రవాణా వ్యవస్థను బలోపేతం చేశారు. వాహనాల రద్దీ తగ్గించేందుకు అటవీ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో మొత్తం 1,418 ఎకరాల విస్తీర్ణంలో 42 పార్కింగ్ ప్రాంతాలు సిద్ధం చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా మిషన్ భగీరథ ద్వారా నిరంతం తాగు నీటి సరఫరా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 5,482 తాగు నీటి నల్లాలు ఏర్పాటు చేసి భక్తులకు శుద్ధమైన తాగునీటిని అందిస్తున్నారు. జంపన్నవాగులో పవిత్ర స్నానాలు చేసే భక్తుల కోసం119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేయడంతో పాటు నీటి పరిశుభ్రత కోసం ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయనున్నారు. 285 బ్లాకుల్లో 5700 టాయిలెట్లను సిద్ధం చేశారు. వాటికి అధనంగా మొబైల్ టాయిలెట్స్‌ను అందుబాటు లోకి తేనున్నారు. పారిశుధ్య నిర్వహణ కోసం ఐదు వేల మంది సిబ్బందిని,150 ట్యాంకర్లు, 100 ట్రాక్టర్లు, 18 స్వీపింగ్ మిషిన్లు, 12 జేసీబీ,40స్వచ్ఛఆటోలు,16 డోజర్లను రంగంలోకి దింపారు.

# రోడ్డు భద్రత మన బాధ్యత

## ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ఐ గణేష్







ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై గణేష్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి, జనవరి అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి లోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఎస్ఐ గణేష్, తన సిబ్బందితో ట్రాఫిక్ రూల్స్ పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదంలో జరిగే నష్టాలను వివరించి తర్వాత విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై క్విజ్ పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి ఎస్ఐ గణేష్, బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు మరియు పోలీస్ సిబ్బంది మహేందర్, అవినాష్, శేఖర్ పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ.విఠల్ రెడ్డి,.....






సీఎం సాయనిధి చెక్కులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బైంసా జనవరి 17 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముధోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన సుమారు 70 మంది బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ( 23 లక్షల 32 వేయిల రూపాయిలు )లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధికి పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వంలో అమ్మాయిలకు ఉచిత ప్రయాణం ఉచితంగా కరెంటు సన్న బియ్యం రైతులకు వారికి బోనస్ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు జాబ్ క్యాలెండర్ ప్రకారం నిరుద్యోగులకు ఉద్యోగాలను కల్పిస్తూ ఇస్తూ ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేర్చే దిశగా 18 గంటలు తెలంగాణ అభివృద్ధి కొరకు పని చేస్తు పేదలకు అభివృద్ధి ఫలాలు అందజేస్తూ చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అని అన్నారు ఈ కార్యక్రమంలో కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనేలు కళ్యాణ్, భైంసా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్లు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ లు,వైస్ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అధికారులతో సమావేశమైన కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జనవరి 17 అమృత్ తెలంగాణ నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 19 వ తేదీ నుంచి 23 వ తేదీలలో అయిదు రోజుల పాటు నిర్మల్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పోయిన సంవత్సరం నిర్మల్ ఉత్సవాల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందామని అన్నారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని నిర్మల్ ఉత్సవాల వేదిక ద్వారా ఆవిష్కరించామని, ఈ సంవత్సరం కూడా రెట్టించిన ఉత్సాహంతో అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఎన్టీఆర్ స్టేడియం సుందరీకరణ పనులు, తదితర ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరుగుదొడ్లు, లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ కొరకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని సూచించారు. హెల్మెట్ ధరించి, నిర్మల్ ఉత్సవాలకు హాజరయ్యే ద్విచక్ర వాహనదారులకు పార్కింగ్ రుసుము పూర్తిగా రాయితీ ఉంటుందని అన్నారు. జిల్లాలోని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మల్ ఉత్సవాలకు ప్రోటోకాల్ ప్రకారం అందరికీ ఆహ్వానాలు అందించాలని అన్నారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతానికి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీవో రత్నకళ్యాణి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వార్డుల మహిళా రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ పూర్తి.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యవేక్షణలో సజావుగా జరిగిన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ.





మున్సిపల్ రిజర్వేషన్ల ను మున్సిపల్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రకటించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా జనవరి 17 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో జరిగే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి, జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీల వార్డుల మహిళా రిజర్వేషన్లను శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖరారు చేశారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పాల్గొని, మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ, లాటరీ పద్ధతి ద్వారా ఎస్టీ, ఎస్సీ, బీసీ, జనరల్ వారీగా మహిళలకు కేటాయించే వార్డులను ఎంపిక చేశారు. ముందుగా కలెక్టర్ మాట్లాడుతూ, నిబంధనల ప్రకారం సిపెక్ సర్వే జనాభా ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేస్తున్నట్లు వివరించారు. ప్రక్రియను మొత్తం పకడ్బందీ వీడియోగ్రాఫ్ పర్యవేక్షణలో నిర్వహించామని వివరించారు. ఈ మహిళా రిజర్వేషన్ల ఖరారు కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పంచాయతీ మహిళా సంఘ భవనానికి 30 లక్షలు మంజూరు

## ప్రొసీడింగ్ కాపీని అందజేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి



గ్రామస్తులకు ప్రోసిడింగ్ కాపీ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా బైంసా జనవరి 17 అమృత్ తెలంగాణ బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బైంసా మండలంలోనికుంభీగ్రామానికి నూతనంగా గ్రామ పంచాయతీ భవనం 20 లక్షల రూపాయలు మరియు మహిళ సోదరీమణుల కోసం మహిళా సంఘ భవన నిర్మాణం కోసం 10 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీని మాజీ ఎమ్మెల్యే జీ విట్టల్ రెడ్డి, మహిళలకు అందించడం జరిగింది. నిధులు మంజూరు చేసి ఇచ్చినందుకు గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హల్ద విజయ్ కుమార్ ఉప సర్పంచ్ మరియు మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# అష్ట లో ఘనంగా రావుల రవి జన్మదిన వేడుకలు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ......





విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా ముధోల్ జనవరి 18 అమృత్ తెలంగాణ ముధోల్ మండలం అష్ట గ్రామంలో మాజీ సర్పంచ్ రావుల పోశెట్టి, కుమారుడు రావుల రవి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదవాలి అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామ ప్రముఖులు లోలం మురళి, బొంగు సంతోష్, లోలం అవినాష్, ఎస్కే మిన్ను తదితరులు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రావుల రవి జన్మదినం సందర్భంగా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చిన మాజీ సర్పంచ్ రావుల పోశెట్టి కుటుంబాన్ని గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# కేస్లాపూర్ నాగోబా జాతర ఏర్పాట్లపై మీడియా సమావేశం

## మహా పూజలు, నాగోబా దర్బార్ వివరాల వెల్లడి



డిపిఆర్ఓ తో మేస్త్రం వంశీయులు నాగోబా జాతర ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన కేస్లాపూర్ నాగోబా జాతర మహోత్సవాల నిర్వహణకు సంబంధించి శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మేస్రం వంశీయులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగోబా ఆలయ పీఠాధిపతి మేస్రం వెంకట్రావు పటేల్ మాట్లాడుతూ, జాతరలో భాగంగానిర్వహించనున్న మహా పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలు,నాగోబాదర్బార్కుసంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడించారు. జాతర ప్రారంభం సందర్భంగా సంప్రదాయబద్ధంగా అభిషేకాలు, పవిత్ర గంగాజలంతో మహా పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నాగోబా దర్బార్ కార్యక్రమం ద్వారా గిరిజనుల సమస్యలను చర్చించి పరిష్కార దిశగా ప్రభుత్వానికి వినతులు సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. మేస్రం వంశీయుల ఆచార సంప్రదాయాల ప్రకారం జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే నేపథ్యంలో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా రవాణా, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరినట్లు తెలిపారు. కేస్లాపూర్ నాగోబా జాతరను విజయవంతం చేయడంలో మీడియా ప్రతినిధులు, భక్తులు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సహకరించాలని మేస్రం వంశీయులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. అనంతరం నాగోబా జాతర ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ మీడియా సమావేశంలో డిపిఆర్ఓ విష్ణువర్ధన్, మేస్రం వంశీయులు చిన్ను పటేల్, కోసు, ఆనందరావు, దేవా రావు, శేఖర్, తుకారం, సంతోష్ (కేస్లాపూర్ సర్పంచ్) పాల్గొన్నారు.

# ఆర్మీలో ఉద్యోగాలు...

## ఘనంగా సన్మానించిన సర్పంచ్ వసంత లస్మయ్య



ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానిస్తున్న సర్పంచ్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 18 అమృత్ తెలంగాణ నర్సాపూర్ మండలంలోని గొల్లమడ గ్రామానికి చెందిన యువకులు కాపెల్లి సంజయ్, తోట రిషి నిన్న విడుదలైన ఆర్మీ ఉద్యోగ ఫలితాల్లో ఉత్తీర్ణులై ఉద్యోగం సాధించడంతో దేశ సేవలో భాగమైన యువకులను వారి తల్లిదండ్రులను గ్రామ సర్పంచ్ వసంత లస్మయ్య గ్రామస్తులు వారిని ఘనంగా గ్రామస్తులు పాల్గొన్నారు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పపేన్ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి సంధ్యారెడ్డి, నాకిడి నవీన్,, లచ్చిరాం, గ్రామస్తులు పాల్గొన్నారు

## నిప్పాని గ్రామంలో ఘనంగా 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు - హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : భీంపూర్ మండలంలోని నిప్పాని గ్రామంలో నిర్వహించిన 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్,జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లెపూల నర్సయ్య, మాజీ డిసిసిబి ఛైర్మన్ అడ్డి భోజరెడ్డి, మాజీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత గార్లతో కలిసి హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ సమేత పద్మావతి శ్రీనివాస కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు ఆడే గజేందర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలు విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ, ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు నిప్పని సర్పంచ్ మల్లెల స్వామి, పిప్పల్ కోటి సర్పంచ్ దాసరి రమేష్, ఆర్లీ సర్పంచ్ కామని అశోక్, కప్పర్ల సర్పంచ్ గంద్రత్ అరుణ్,భీంపూర్ సర్పంచ్ రవీందర్ సీనియర్ నాయకులు అను పటేల్,సుదర్శన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మనీష్ రెడ్డి,అమరేందర్ రెడ్డి,గంగన్న,మాజీ పాక్స్ ఛైర్మన్ మందుల రమేష్,సీనియర్ నాయకులు కౌడల నారాయణ,కౌడల సంతోష్,మతీన్ పటేల్,ఉప సర్పంచ్ ముశ్రాన్,హేమంత్, శ్రీనివాస్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యండి సద్దాం,మురళి గౌడ్,మౌలానా తదితరులు ఉన్నారు

## నిర్మల్ లో సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం



నిర్మల్ పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి ని శాల్వాతో సన్మానిస్తున్న ముధోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి,

నిర్మల్, జనవరి 17 ( అమృత్ తెలంగాణ ): నిర్మల్ పట్టణంలో నిర్వహించిన ప్రజావేదిక బహిరంగ సభకు హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డికి ముధోల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముధోల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు ముఖ్య అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు గంగారెడ్డి తెలిపారు. ముధోల్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ (సమీకృత గురుకుల పాఠశాల) ఏర్పాటు కోసం స్థల సేకరణ పూర్తయ్యిందని, కావున వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పాఠశాల మంజూరుకు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలో మంజూరైన ATC సెంటర్ (అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్) పనులు త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణాన్ని చేపట్టాలని రైతుల తరఫున విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములుగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగ పుత్రుల సంక్షేమానికి కృషి చేయాలి : జిల్లా అధ్యక్షులు:పల్లికొండ ప్రవీణ్.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ జనవరి 17: తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాలలో వెనుకబడిన గంగపుత్రుల సంక్షేమానికి కృషి చేయాలని గంగపుత్ర సంఘాల జిల్లా అధ్యక్షులు పల్లికొండ ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు. శనివారం గంగపుత్ర మండల అధ్యక్షుడు కంతి హరి కుమార్ ఆధ్వర్యంలో వెల్లుల గ్రామంలో ని సంఘ భవనంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి మండలంలోని తొమ్మిది గ్రామాలకు చెందిన గంగపుత్ర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ మేరకు పల్లికొండ ప్రవీణ్ మాట్లాడుతూ, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో మాజీ సీఎం కేసీఆర్ రాజేసిన కులాల కుంపటిలో తెలంగాణలో ఎంతోమంది మత్స్యకారులు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు అప్పటి మాజీమంత్రి ఈటల రాజేందర్ ప్రోద్బలంతో చెరువులు, కుంటలపై అన్య కులస్తుల ఆధిపత్యం పెరిగి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయారని, దానికి తోడు ప్రతి ఏడాది వర్షాకాలం ఆరంభంలో జరగాల్సిన టెండర్ల ప్రక్రియ నిలిచిపోవడం గంగపుత్రుల ఉపాధికి పెను విఘాతంగా మారిందని అన్నారు. ఈ ఏడాది సమృద్ధిగా కురిసిన వర్షాలతో చెరువులు, కుంటలు నిండుకుండలా మారినా.. చేప పిల్లల పంపిణీ అటకెక్కడంతో, మత్స్యకారుల పరిస్థితి అగమ్య గోచరంగ మారిందని అన్నారు. పాలకుల నిర్లక్ష్యం. అధికారులు అలసత్వం గంగపుత్రులకు శాపంగా మారిందని, ఎన్ని ప్రభుత్వాలు మారినా మత్స్యకారుడి తలరాత మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రంగాలలో వెనుకబడిన గంగ పుత్రులు చివరకు చెరువులు, కుంటల పై అన్య కులస్తుల ఆధిపత్యాన్ని ఎదుర్కోవాల్సి రావడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం.. అనేక సమస్యలతో సతమతమవుతున్న మత్స్యకారుల అభివృద్ధికి పెద్ద పీట వేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గంగపుత్ర సంఘాల అధ్యక్షులు మరియు ప్రతినిధులు హైకోర్టు అడ్వకేట్ పల్లికొండ అరవింద్, మంచాల జలపతి, బొబ్బిలి టేల రాజయ్య,లి పర్రె శంకర్, వన్నెల నరసయ్య, ఆర్మూర్ రమేష్, పల్లికొండ భూమేష్, ఆర్మూర్ గంగాధర్, మేడిపల్లి రవి, రమేష్, శేఖర్, గంగాధర్, కిషన్, బొబ్బిలి చిన్న రాజయ్య, దావని శ్రీనివాస్, గోపి, మూట అశోక్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్ని దానాల కన్న రక్తదానం గొప్పది




అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : ఇచ్చోడ మండల కేంద్రంలోని వివేకానంద డిగ్రీ కళాశాలలో కీ.శే. సురుకుంటి శ్రీధర్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా యువకులకు ఆదర్శంగా మొదటగా ఎమ్మెల్యే రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాల్లో రక్తదానాల శాతం తక్కువగా ఉంటుందని దానిని పెంచడానికే మొదటగా ముందుకు వచ్చి వారిలో అవగాహన కల్పించాడానికే రక్తదానం చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువతి యువకులకు అభినందించారు. కీ.శే. సురుకుంటి శ్రీధర్ రెడ్డి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న సంకల్పంతో ఇచ్చోడ మండల కేంద్రంలోనే మొట్ట మొదటగా వివేకానంద విద్యాసంస్థలను ఏర్పాటు చేశారన్నారు. ఆయన సేవలకు ఎందరో విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలకు చేరారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




శాసనసభ్యులు అనిల్ జాదవ్ రక్తదానం ఇస్తున్న దృశ్యం

## కొత్త పాలక వర్గం కొత్త ఆలోచన.

### సంక్రాంతికి క్రికెట్,వాలీబాల్ పోటీలు.

### మొగిలిపేట సర్పంచ్, కళారమేష్ మరియు పాలక వర్గం.







మల్లాపూర్ అమృత్ తెలంగాణ జనవరి 17: శుభకరమైన సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా మొగిలిపేట గ్రామంలో సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామంలోని మొత్తం 12 మంది వార్డు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ప్రత్యేక క్రికెట్ మరియు వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు.తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ లో

విజేతలు: ఆకాశ్ టీమ్
రన్నర్స్: చిట్టాడ నూతి బాయ్స్
ఉత్తమ బౌలర్: రోహిత్
ఉత్తమ బ్యాట్స్‌మన్: రోహిత్
మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్: అరుణ్
మ్యాన్ ఆఫ్ ది సిరీస్: కళ్యాణ్
వాలీబాల్ టోర్నమెంట్ ఫలితాలు:
ప్రథమ స్థానం: ఆకాశ్ టీమ్
ద్వితీయ స్థానం (రన్నర్ కప్):లిలి ఓల్డ్ బస్టాండ్ బాయ్స్
తృతీయ స్థానం:తేజా టీమ్
చతుర్థ స్థానం: వర్మాస్ టీమ్

ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు , అలాగే మెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లాపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ పక్క గ్రామాల సర్పంచ్‌లు మరియు పలువురు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

మొగిలిపేట గ్రామ ప్రజలు మరియు యువత అందరి సహకారంతో ఈ క్రీడోత్సవం ఐక్యతకు, స్నేహానికి, క్రీడాస్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది. విజేతలు, పాల్గొన్న ఆటగాళ్లు, నిర్వాహకులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ సర్పంచ్ కళారమేష్ మరోసారి హృదయపూర్వక అభినందనలు తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో తల్లి కొడుకుకు గాయాలు

### సూప్రోను అతి వేగంతో అజాగ్రత్త నడిపి ప్రమాదానికి కారణమైన డ్రైవర్ కిషోర్ కుమార్......

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 17 అమృత్ తెలంగాణ నిర్మల్ రూరల్ మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన వనపర్తి కిషోర్ కుమార్, 32 తన తల్లి వనపర్తి లక్ష్మి, 53 ఇద్దరు నందిపేటలో వారి బంధువుల అంత్యక్రియలకు మోటార్ సైకిల్ పై వెళ్తుండగా మార్గమధ్యలో అర్లి-కె గ్రామం దాటిన తర్వాత లోకేశ్వరం వైపు నుండి అర్లి వైపు వస్తున్న మహేంద్ర సుప్రో డ్రైవర్ బళ్ళారి శ్రీకాంత్ కుంటాల మండలం మదన్పూర్ గ్రామానికి చెందిన అతను సూప్రోను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ కిషోర్ కుమార్ నడుపుతున్న మోటార్ సైకిల్ ను ఢీకొట్టడంతో వీరు కింద పడగా కిషోర్ కుమార్, కు మోకాళ్లపై చేతి భుజాలకు వెనుక కూర్చున్న తల్లికి తలపై కాలుకు మరియు నడుపుకు తీవ్ర గాయాలు అవడంతో వెంటనే 108 అంబులెన్స్ లో నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స తరలించినారని కిషోర్ కుమార్ తండ్రి వనపర్తి హన్మాండ్లు పోలీస్ స్టేషన్ నర్సాపూర్ జి లో దరఖాస్తు ఇవ్వగా ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

## తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల




జగిత్యాల, అమృత్ తెలంగాణ జనవరి 17: తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతిలో ప్రవేశానికి, అలాగే 7 నుండి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి (మ్యాకప్ అడ్మిషన్స్) ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన ముఖ్యమైన వివరాలు ఇలా ఉన్నాయి: ముఖ్యమైన తేదీలు:ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ: 28-01-2026 నుండి 28-02-2026 వరకు.హాల్ టికెట్ల డౌన్‌లోడ్: 09-04-2026 నుండి.పరీక్ష నిర్వహణ తేదీ: 19-04-2026 (ఆదివారం). పరీక్షా సమయాలు:6వ తరగతి: ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు. 7 నుండి 10వ తరగతి:మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు.దరఖాస్తు రుసుము:ఓబీసీ (OBC) విద్యార్థులకు: రూ. 200/- SC, ST, BC, PH మరియు ఈడబ్ల్యూఎస్ (జుబో) విద్యార్థులకు: రూ. 125/- దరఖాస్తు విధానం:అర్హులైన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ https://tgms.telangana.gov.in ద్వారా నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కోరారు.

## క్రీడాకారులను తయారు చేయడమే సీఎం కప్ లక్ష్యం



ఆలేరు టౌను :అమృత్ తెలంగాణ: గ్రామీణ క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా సీఎం కప్ పనిచేస్తుందని, తహసిల్దార్ వి ఆంజనేయులు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల అన్నారు. ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్ తో కలిసి ,ఆలేరు పట్టణంలో శనివారం తెలంగాణ క్రీడా ,జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానం నుండి ,సీఎం కప్ కార్యక్రమం లో భాగంగా, ఆలేరు పట్టణంలో హైస్కూల్ నుండి, కనకదుర్గ ఆలయం వరకు ఉ పాధ్యాయులు ,క్రీడాకారులు, విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి, పిఈటి జి మధు, వివిధ పాఠశాలల ల పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు..





ఊరుకొండ :అమృత్ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వారం రోజులపాటు హనుమాన్ నామస్మరణతో అత్యంత భక్తిశ్రద్ధలతో వారం రోజులపాటు కొనసాగే బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు ఉదయం ఊరుకొండపేటకు చెందిన కీర్తిశేషులు చిరువెల్లి కృష్ణమూర్తి శర్మ అర్చకుల గృహం నుండి ఉత్సవ మూర్తిని పల్లకిలో మంగళ వాయిద్యాలతో ఆలయ ప్రవేశం చేయడం జరుగుతుంది. ధ్వజారోహణము మూలస్వామి వారికి పంచామృత అభిషేకము నూతన వస్త్రధారణ వెండి అభర్ణములతో అలంకారములతో గణపతి నవగ్రహ అష్ట దిక్పాలక హనుమత్ మూల మంత్ర ప్రధాన హోమం సహస్రనామార్చన జరిపించారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయం చుట్టూ శకటోత్సవం (బండ్లు తిరుగుట) కార్యక్రమాన్ని దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, దేవాలయ ఈఓ సత్యచంద్రారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణలతో జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, దేవాలయ సిబ్బంది, అర్చకులు, పోలీస్ సిబ్బంది, వివిధ ప్రాంతాల భక్తులు, యాత్రికులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీ చైర్మన్ బిసి మహిళ కే..

ఆలేరు :అమృత్ తెలంగాణ: నియోజకవర్గ కేంద్రం ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల అధికారులు రాష్ట్రాన్ని యూనిట్ గా తీసుకొని చేసిన రిజర్వేషన్లలో ఆలేరు మున్సిపాలిటీ బీసీ మహిళగా రిజర్వేషన్ అయింది. వార్డ్ కౌన్సిలర్లు రిజర్వేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం కలెక్టర్ హనుమంతరావు సమక్షంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మున్సిపాలిటీల వార్డుల రిజర్వేషన్లు ఎంపిక జరిగింది.

1 వార్డ్ జనరల్ మహిళ
2 వార్డ్ ఎస్ సి మహిళ
3 వార్డు జనరల్
4 వార్డ్ జనరల్ మహిళ
5 వార్డ్ బీసీ జనరల్
6 వార్డ్ ఎస్టి జనరల్
7 వార్డ్ జనరల్ మహిళ
8 వార్డ్ బీసీ జనరల్
9 వార్డ్ ఎస్సీ జనరల
10 వార్డ్ బిసి మహిళ
11 వార్డు జనరల్
12 వార్డ్ జనరల్ మహిళ గా

రిజర్వేషన్ ఖరారు అయ్యాయి. కథ మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్ పదవి బీసీ జనరల్. ఉన్నది. ప్రస్తుతం బీసీ మహిళా గా మారింది. వార్డుల విషయానికి వస్తే




8 వ వార్డు గతంలో మహిళగా ఉన్నది ఇప్పుడు బిసి జనరల్ గా మారింది. గతంలో 2వ ,10వ, వార్డులు ఎస్సీ గా ఉండగా ప్రస్తుతం 10వ వార్డు బీసీ మహిళగా మారింది. 2 వార్డ్ ఎస్సీ మహిళగా తొమ్మిదవ వార్డ్ ఎస్సీ జనరల్ గా రిజర్వేషన్ అయ్యాయి. 2, 8, 9, 10. మార్పులు జరగగా మిగతా 8 వార్డులు యధావిధిగా గతంలో రిజర్వేషన్ ఉన్నట్లుగానే యధాతథంగా ఉన్నాయి. గతంలో ఎక్కువ స్థానాలు బి ఆర్ ఎస్ పార్టీ ఎక్కువ స్థానాలు దక్కించుకోవడంతో చైర్మన్ పదవి వస్పరి శంకరయ్యను వరించింది. రిజర్వేషన్ అనుకూలించలేదని బాధపడుతున్నారు. పోయినసారి ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులు మాత్రం సంతోషంగా ఉన్నారు. రిజర్వేషన్లు యదార్థతగా ఉండడంతో పోటీ చేస్తే ఈసారి గెలుస్తామని ధీమాతో వ్యక్తం చేస్తున్నారు.

# పాలమూరును అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దడమే నా కల: సీఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: 'ప్రజాపాలన -- ప్రగతి బాట' కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో శనివారం వెయ్యి కోట్లకు పైగా పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. తట్టా బుట్ట పట్టుకుని ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లిన పాలమూరును తెలంగాణలోనే అత్యంత అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి తెలంగాణ పర్యటనకు వచ్చే వారు తప్పనిసరిగా పాలమూరు జిల్లాను సందర్శించేలా అభివృద్ధి చేయాలన్నది తన కల అని చెప్పారు. త్వరలోనే నా కలను నెరవేర్చుకుంటా అని అన్నారు. ఒకప్పుడు రాష్ట్ర పర్యటనకు వచ్చిన వారు గ్రాంట్ల కోసం పాలమూరులోని పేదరికాన్ని చూపించిన సందర్భాలు అత్యంత బాధాకరమని,

పదేండ్లు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల సమస్యలను పరిష్కరించి ముందుకు సాగుతున్నామని అన్నారు. పాలమూరు అభివృద్ధి కోసం అందరం కలిసిమెలిసి పనిచేద్దామని, పాలమూరును అభివృద్ధి చెందిన ప్రాంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

# మున్సిపాలిటీ వద్దు.. గ్రామపంచాయతీ ముద్దు

ఆలేరు టౌను :అమృత్ తెలంగాణ: ఆలేరు మున్సిపాలిటీ వద్దు, బహుదూర్ పేట గ్రామపంచాయతీ ముద్దు, బహదూర్‌పేట గ్రామ ప్రజల నిరవధిక నిరసన దీక్షలు శనివారం చేపట్టారు. ఆలేరు మున్సిపాలిటీలో విలీనం చేసిన బహదూర్‌పేట గ్రామాన్ని తిరిగి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ ప్రజలు నిరవధిక నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గత ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో బహదూర్‌పేటను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని, అయితే ఆ హామీని పూర్తిగా మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ నుంచి మున్సిపాలిటీలో విలీనం చేసిన తర్వాత ,అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా పరిస్థితి నెలకొందని విమర్శించారు. ఉపాధి అవకాశాలు లేక గ్రామ ప్రజలు బతుకుతెరువు కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మున్సిపాలిటీలో చేరిన తర్వాత ఇంటి పన్ను, నల్ల పన్నుల




భారం భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలుమార్లు ఎమ్మెల్యేకు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశామని, అయినప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు తమ గ్రామాన్ని చిన్నచూపుగా చూస్తున్నారని ఆరోపించారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్‌ను బహిష్కరిస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొంతుల సరేష్, ముద్దపాక విజయ్,పర్శి నరేశ్, జంపాల అంజయ్య, కుళ్ళ సాయిలు, వస్పరి బాలనరయ్య, ఖమ్మంపల్లి నరేశ్, హరి ప్రసాద్, దొంతుల పాల్గొన్నారు.


# కెల్విన్ క్లైయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ %ఋ% అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా షైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మళ్లీ షూటింగ్ కు సిద్ధమవుతున్న మహేష్


ఆర్ఆర్ఆర్ తర్వాత దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అంచనాలు తారా స్థాయిలో ఉండగా, ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించేలా రాజమౌళి దీన్ని తెరకెక్కిస్తున్నారు. కనీసం సినిమాను అనౌన్స్ కూడా చేయకుండానే ఎస్ఎస్ఎంబీ29ను మొదలుపెట్టి సెట్స్ పైకి తీసుకెళ్లి ఆల్రెడీ రెండు షెడ్యూల్స్ ను కూడా పూర్తి చేశారు రాజమౌళి. రెండు షెడ్యూల్స్ షూటింగ్ అయిపోయాక షూటింగ్ కు కాస్త గ్యాప్ ఇచ్చింది చిత్ర యూనిట్. ఈ గ్యాప్ లో ప్రియాంక చోప్రా మళ్లీ యూఎస్ వెళ్లగా రాజమౌళి తన డాక్యుమెంటరీ ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లారు. ఇక హీరో మహేష్ బాబు తన ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కోసం రోమ్ కు వెళ్లారు. వెకేషన్ కు వెళ్తూ ఎయిర్‌పోర్టులో మహేష్ తన పాస్‌పోర్ట్‌ను అక్కడున్న ఫోటోగ్రాఫర్లకు చూపించిన



వీడియో నెటిజన్లను ఆకట్టుకోవడంతో పాటూ నెట్టింట వైరల్ కూడా అయింది. అయితే ఇప్పుడు మహేష్ తన వెకేషన్ ను ముగించేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన మహేష్ ఇప్పుడు మళ్లీ రాజమౌళి తో కలిసి సెట్స్ లో జాయిన్ అవడానికి రెడీగా ఉన్నారు. త్వరలోనే ఎస్ఎస్ఎంబీ29కు సంబంధించిన నెక్ట్స్ షెడ్యూల్ మొదలయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ సినిమాకు విజయేంద్ర ప్రసాద్ కథను అందించగా, ఫారెస్ట్ అడ్వెంచర్ గా ఎస్ఎస్ఎంబీ29 రూపొందుతుంది. ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో పృథ్వీ రాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఎస్ఎస్ఎంబీ29ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్ లో కె.ఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాను అనౌన్స్ చేస్తూ రాజమౌళి ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ఫిల్మ్ నగర్ లో వార్తలు వినిపిస్తున్నాయి.

# బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా?


చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత పూజాహెగ్డే ఎలాంటి పరిస్థితుల్లోకి వెళ్లిందో తెలిసిందే. తెలుగు అవకాశాలు కాదని మరి హిందీకి వెళ్లడంతో అక్కడ సీన్ ఒక్కసారిగా రివర్స్ అయింది. అవకాశాలు ఇచ్చినట్లే ఇచ్చి చేతిలో ఛాన్సులు లాక్కున్నట్లు కనిపించింది. వచ్చిన అవకాశాల్లో నటించిన అవి బాక్సాఫీస్ వద్ద నిరుత్సాన్నే మిగిల్చాయి. దీంతో చేతిలో కొత్త అవకాశాలు లేక..తెలుగు ఛాన్సులు రాక ఇబ్బంది పడింది. చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. కానీ దురదృష్టం వెంటాడుతుంటే చేసేదేముంటుంది? కమిట్ అయిన ప్రాజెక్ట్ అర్థంతరంగా ఆగిపోవ డంతో మళ్లీ డైలమాలో పడాల్సిన పరిస్థితి కనిపించింది. సరిగ్గా ఇదే సమయంలో హిందీలో అయితే ఈ అవకాశం కూడా ఎంతవరకూ నిజమో అన్న సందేహం సైతం తనలో తనకి కలిగింది. ఉంటుందా? ఊడుతుందా? అన్నది సెట్స్ కి వెళ్లేవరకూ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపించన పరిస్థితి. తాజాగా తన సంతోషాన్నంతటిని సోషల్ మీడియా లో షేర్ చేసుకోవడంతో ఛాన్స్ నిజమే అని ఖరారైంది. సినిమా షూట్ లో పాల్గొన్నట్లు అమ్మడు రివీల్ చేసింది. రెండు రోజులుగా సెట్స్ కి వెళ్తున్న ట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాలో తానే హీరోయిన్ అని మరోసారి కన్ఫమ్ చేసుకుంది. వచ్చిన అవకా శాలు చేజారిపోతే



ఎలా ఉంటుందో? అమ్మడికి ఇప్పుడు బాగానే అర్థమైంది. షూటింగ్ లో జాయిన్ అయ్యాను? అన్న విషయాన్ని పూజాహెగ్డే కెరీర్ లో ఇంత వరకూ ఏ సినిమా విషయంలో చెప్పలేదు.




# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!




'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com